# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 55 | శనివారం, 08 నవంబర్ 2025




## కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన

**పాలకుర్తి వాణి, జనగామ :** స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్న లోమ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఇంటింటికి వెళుతూ.. ఓటు అభ్యర్థిస్తూ..

### జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విస్తృత ప్రచారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. బోరబండ డివిజన్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో ఉత్సాహం నింపారు పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీనే ప్రజలకు సేవ చేయగల శక్తి కలిగిన పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ యువ నాయకుడు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న నాయకుడు. మీ ఓటు ఆయన గెలుపుతో పాటు ప్రజల భవిష్యత్తుకి కూడా బలం చేకూరుస్తుంది అని అన్నారు.


WANTED


విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# ఘనపూర్, గండి రామారం రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల




**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** జనగామ జిల్లాలో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఘనపూర్, గండి రామరామ్ రిజర్వాయర్ లో విడుదల చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందన్నారు. కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ.. జిల్లా లోని మొత్తం 736 చెరువులు, 9 రిజర్వాయర్ లలో 2 కోట్ల 72 లక్షల చేప పిల్లల విడుదల లక్ష్యం కాగా.. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కార్యక్రమం లో ఆర్డీ ఓ వెంకన్న, జిల్లా మత్స్య శాఖ అధికారి రానా ప్రతాప్, డీపీవో, తహసీల్దార్ జిల్లా మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసోమేశ్వర ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తి లో ని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఇంచార్జ్ ఈవోగా భాగం లక్ష్మీ ప్రసన్న శుక్రవారం బాధ్యత స్వీకరించారు. ప్రస్తుతం లక్ష్మీ ప్రసన్న లింగాల ఘణపురం మండలం నవాబుపేట శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఈవోగా విధుల్లో ఉన్నారు. ఇప్పటి వరకు పాలకుర్తి దేవాలయం ఇన్చార్జి ఈవోగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఈవో సల్వాది మోహన్ బాబు పని చేశారు.



# వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** హైదరాబాద్ నర్సింగ్ లోని అడ్రెస్ కన్వెన్షన్ లో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మేన కోడలు చరిత, ఆదిత్య వివహమహోత్సవంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వదువరులను అశీర్వదించారు. ఈ వేడుకలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కురవి ఎస్సై సతీష్

**పాలకుర్తి వాణి, కురవి:** బలపాల గ్రామానికి చెందిన సైదమ్మ అనే వృద్ధ మహిళ తన భర్త మరణించి, సంతానం లేక ఒంటరిగా జీవిస్తోంది. ఆహారం లేక అనారోగ్యంతో బస్టాండ్ సమీపంలో నివసిస్తున్నట్లు జిల్లా ఎస్పీకి సమాచారం అందింది. ఎస్పీ ఆదేశాలతో కురవి ఎస్సై గండ్రాతి సతీష్ వెంటనే స్పందించారు. తన సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి సైదమ్మను పలకరించి, ఆమెతో మాట్లాడారు. ఆపై మానవత్వాన్ని చాటుతూ ఆమెకు స్నానం చేయించి, కొత్త దుస్తులు వేయించి, అన్నం పెట్టించి, దుప్పట్లు, బట్టలు అందించారు. ఖమ్మంలో ఉన్న అన్నం ఫౌండేషన్ వారితో సంప్రదించి, ఆ సంస్థలో ఆమెను సురక్షితంగా చేర్పించారు. ఎస్సై గండ్రాతి సతీష్ పోలీస్ సేవలో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, అనాధలకు నిత్యం ఉచితంగా భోజనం అందించే అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలుపుతూ రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.





# ధాన్యం కొనుగోలులో ఆలస్యం ఉండద్దు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

పాలకుర్తి వాణి, రఘునాథపల్లి: రఘునాథపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం సందర్శించారు. కలెక్టర్.. కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్ లను పరిశీలించి, ఎప్పటికప్పుడు వచ్చే ధాన్యం వివరాలు, కొనుగోలు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో.. తేమ వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి... ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలని...వర్షం వచ్చే సూచనలు తెలిసినప్పుడు కేంద్రం లో ఉన్న ధాన్యం తడవకుండా వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ ఫణి కుమార్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని వెంగళరావు నగర్ డివిజన్ లో 121,122, మధుర నగర్ లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా వైరా ఎమ్మెల్యే రామదాసు, రాష్ట్ర కోఆర్డినేటర్ ఓబీసీ, వెంగళరావు నగర్ ఎన్నికల ఇన్చార్జి పులి గణేష్ గౌడ్, నాగార్జున రెడ్డి వెంగల్ రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మనోజ్, నర్సిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, ఖర్దుర్ అశోక్, యూత్ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాణి పనికబూత్ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొని, విసత్రృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవును ఆదరించి ఆశీర్వదించి అసెబ్లీ కి పంపి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్రం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, 6 గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, ప్రజలు మర్చిపోకుండా నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# విద్యార్థులకు ప్లేట్లు అందజేత



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** వల్మిడి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలతో పాటు హరిజన కాలనీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు దాత చేయితగా నిలిచారు. 150 భోజనం ప్లేట్స్ కీర్తిశేషులు రంగు మల్లయ్య జ్ఞాపకార్థం బీసు.లలిత యాదగిరి అందజేశారు. మూడు పాఠశాలల తరపున గ్రామస్తులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.



## విసూత్నంగా వందేమాతరం
# గీతాలాపాల

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండల కేంద్రంలో సుధ హైస్కూల్ లో విద్యార్థులు వినూత్నంగా ప్రదర్శన చేపట్టారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా @ 150 అనే అక్రుతి లో కూర్చుని దేశభక్తిని చాటారు విద్యార్థిని విద్యార్థులు.




# బీసీ హక్కుల సాధనే సంకల్పం

■ జంపాల రాజు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సామాజిక న్యాయ సాధన కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం అత్యవసరం అని జంపాల రాజు తెలిపారు. రాష్ట్ర ప్రజల్లో బీసీ వర్గాలం 52 శాతం జనాభా కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం 23 శాతం మాత్రమే రిజర్వేషన్ లభిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన కమిటీ ఏర్పాటు చేసి ప్రతి గ్రామ, మండల జిల్లాలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆయన కోరారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, రైతులు, వ్యాపారస్తులు అందరం కలసి బీసీల 42 శాతం ఉద్యమన్ని బలంగా కొనసాగించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేంత వరకు ర్యాలీలు, దీక్షలు ధర్నాల ద్వారా బీ సీ ల పట్టుదలను నిరూపించాలని ఆయన కోరారు. బిసి సామజిక సంఘాల, కుల సంఘాలు అందరం కలసి ఒకే వేదికపైకి వచ్చి రాజ్యాంగ పరిధిలో శాంతియుత ఉద్యమం చేయాలన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పనులు పరిశీలన



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం తీగారం ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో వేదవతి ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రైమరీ స్కూల్లో టీచరు, పిల్లలతో పాఠశాల స్థితిగతులను చర్చించి పిల్లలతో ఆంగ్ల పాఠ్యాంశాన్ని చదివిస్తూ, పఠన సామర్థ్యాన్ని తెలుసుకుని ఉపాధ్యాయురాలికి తగుసూచనలు చేశారు. గ్రామంలోని పారిశుధ్యం , త్రాగునీరు ,వీధి దీపాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో టీచర్, ఆయా రిటైర్ అయ్యి ఉన్నందున ఐసిడిఎస్ వాళ్ళతో మాట్లాడి ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో అన్నారు. వారి వెంట హౌసింగ్ ఏ ఈ, రోహిత్ , పంచాయతీ కార్యదర్శి బక్క మహేష్, సిబ్బంది ఉన్నారు.



# వందేమాతర గీతం అందరికీ స్ఫూర్తి

## కేయూ యూత్ ఆఫీసర్ డాక్టర్ బైరి నిరంజన్

**పాలకుర్తి వాణి, హనుకొండ :** 150వ వందేమాతరం గీతం ఆవిర్భావ సందర్భంగా సుబేదారి యూనివర్సిటీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు అందరూ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ యూత్ ఆఫీసర్ డాక్టర్ బైరి నిరంజన్ మాట్లాడుతూ బంకింగ్ చంద్ర చటర్జీ రాసిన గీతం ప్రపంచంలోని చాలా దేశాలకు ఆదర్శప్రాయం అయిందని అన్నారు. మానవాళి మనుగడకు ఇలాంటి గీతాలు ఇంకా ఈ దేశంలో రావాల్సి ఉందని తెలిపారు. చి సందేశాలను ఇప్పుడున్న విద్యార్థిని విద్యార్థులు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఓ రవీందర్, డాక్టర్ ఈ రాజు, డాక్టర్ రమాదేవి, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రాంబాబు, డాక్టర్ నరేందర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ సుధీర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సరిత, డాక్టర్ రజిత, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నవీన్, డాక్టర్ మురళి, నిరంజన్, కేశవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాగృతి నేత కవిత పర్యటనను
# విజయవంతం చేయాలి

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 8, 9వ తేదీలలో వరంగల్ హన్మకొండ జిల్లాల పర్యటనకు కవిత వస్తున్న సందర్భంగా హన్మకొండలో తెలంగాణ జాగృతి వరంగల్ హన్మకొండ జిల్లా జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్రిక సమావేశంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ మాట్లాడారు. కాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలో వరి పంటను కవిత పరిశీలిస్తారని, ఉనికిచర్ల ఎక్స్ రోడ్ దగ్గర జాగృతి జిల్లా శ్రేణులు కవితక్కకు బైక్ ర్యాలీ ద్వారా స్వాగతం పలుకుతారని తెలిపారు. తరువాత సమ్మయ్య నగర్ వరద ముప్పు ప్రాంత బాధితులను సందర్శించి ఎంజీఎం ఆస్పత్రి, సీకేఎం ఆస్పత్రి, ఎస్సార్ నగర్ ప్రాంతాలను సందర్శిస్తారని అన్నారు. జాగృతి రాష్ట్రా అధికార ప్రతినిధి డా నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర జాగృతి పోషిస్తుందని రైతులను అన్ని వర్గాలను మోసం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలను కన్నీళ్లు పెట్టిస్తుందని అన్నారు. వారి గోడు వినటానికి కవిత జనం బాట చేపట్టారని అన్నారు. రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మరిపల్లి మాధవి మాట్లాడుతూ మహిళా సాధికారిత కేవలం కవితతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి శ్రీశైలం, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాకల రాణి, మంజుల, వంశీకృష్ణ, సొల్తీ కిషోర్, జన్ను సంతోష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# 9న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సభ

**పాలకుర్తి వాణి, మహబూబ్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9న ఉదయం 11 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పద్మావతి కాలనీ, గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ నిర్వహించనున్నారు. రాష్ట్రంలోనే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం, ఉద్యోగుల్లో చైతన్యం కల్పించే భాగంగా ఆత్మీయ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభకు విద్యావేత్తలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఔ ట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఆహ్వానం తెలుపుతూ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోయిపడి శ్రీధర్ పిలుపునిచ్చారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341